

వివరాలు మెయిన్‌లో

**పండించిన ప్రతి గింజా కొనేవరకూ వదిలిపెట్టం**


ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

బుధవారం | 27 మే , 2026 | పేజీలు : 07


# కార్మికుల హక్కుల కోసం ఎంప్లాయిస్ యూనియన్ పోరాటం

### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి

### ఆర్టీసి కార్మికుల కోసం ఎఐటియుసి ఎప్పడూ అండగా నిలిచి పోరాటం

### ఎంప్లాయిస్ యూనియన్ రీజినల్ గౌరవ అధ్యక్షులు, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి



**ప్రజాపక్షం/దేవరకొండ** : కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఎంప్లాయిస్ యూనియన్ పోరాటం చేస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం టిజిఎస్‌ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్ దేవరకొండ డిపో సమావేశం సిపిఐ కార్యాలయంలో డివి. నారాయణ అధ్యక్షతన జరిగింది. 2019 నుండి ఆర్టిసి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసి చివరకు ఆర్టిసిలో కలిసి వచ్చే సంఘాలతో జేఏసి ఏర్పాటు చేసి ఉద్యమ కార్యచరణ చేయడం జరిగిందని దేవరకొండ డిపో ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి తెలిపారు. ఆర్టిసి కార్మికుల హక్కుల కోసం ఎంప్లాయిస్ యూనియన్ నిరంతరం అండగా నిలిచి పోరాడుతుందని, కార్మిక వర్గ శ్రేయస్సు కోసం సిపిఐ ఎప్పుడు ముందుండి పోరాడుతుందని అన్నారు. ఆరు సంఘాల జేఏసి ఆధ్వర్యంలో 24 ఫిబ్రవరి 2026న ఛలో సెక్రటేరియట్ కార్యక్రమం నిర్వహించి కార్మికుల సమక్షంలో 13 మార్చి 2026న సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని 22ఏప్రిల్ 2026న సమ్మె ప్రారంభమైన తర్వాత ప్రభుత్వం యాజమాన్యం స్పందించి చర్చలకు పిలిచి 32 డిమాండ్లను అంగీకరించిందని అన్నారు. ఆర్టీసి కార్మికులను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా విలీనం చేస్తామని 2021 వేతన సవరణన 11శాతం గా అమలు చేయడానికి, ఆర్టీసిలో యూనియన్ కార్యకలాపాలను కొనసాగించుకోవడానికి, ఆర్టీసి మేనేజింగ్ డైరెక్టర్‌కి ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. ఆర్టీసిలో కొన్ని కార్మిక సంఘాలు సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నం చేసినా మొక్కవోని ధైర్యంతో ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పడిన ఆరు సంఘాల జేఏసి కార్మిక వర్గాన్ని సమీకరించి పెద్ద ఎత్తున సమ్మెను జయప్రదం చేసినదని అన్నారు. వేతన సవరణ1/4/2021 నుండి అమలు చేయటానికి అంగీకరించినారని 2017 వేతన సవరణకు సంబంధించిన రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలను చెల్లించడానికి, 2021వేతన సవరణ బకాయిలను కూడా రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లించడానికి అంగీకరించినారని అన్నారు. ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జేఏసి చారిత్రక ఉద్యమం నిర్వహించి 32డిమాండ్‌లు సాధించుకోవడం జరిగిందని తెలిపారు. ఇప్పుడు ఆర్టీసి కార్మిక వర్గం అంత ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్‌ను బలపరిచి బలోపేతం చేయాలని అన్నారు.

ఎంప్లాయిస్ యూనియన్ రీజినల్‌గౌరవ అధ్యక్షులు, ఏఐటీయూసి జిల్లా కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసి కార్మికుల కోసం ఏఐటీయూసీ ఎప్పుడు అండగా నిలిచి పోరాడుతుందని అన్నారు. ఆర్టీసి కార్మికుల శ్రేయస్సుకు ఎంప్లాయిస్ యూనియన్ ఎప్పుడు పాటుపడుతుందని ఆర్టీసి పరిరక్షణ కోసం ఎంప్లాయిస్ యూనియన్ ఎప్పుడు ముందుంటుందని ఆయన పేర్కొన్నారు. ఈసమావేశంలో ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి పాండురంగయ్య, నల్గొండ రీజియన్ కార్యదర్శి ఎన్‌ఆర్‌సి రాజు, అధ్యక్షులు జమాల్‌గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, నారాయణ, యాదయ్య, మైనోద్దీన్, హరి, మన్సుర్, బాబ, విజేరెడ్డి, జానీపాషా, తదితరులు పాల్గొన్నారు. అనంతరం డిపో నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జానీపాషా, అధ్యక్షులుగా హరి, కార్యదర్శిగా జనార్ధన్‌రెడ్డి, కోశాధికారిగా యాదయ్య, ఉపాధ్యక్షులుగా కేవిఎన్‌రావు, సహాయ కార్యదర్శిగా లక్ష్మయ్య, ముఖ్య సలహాదారులుగా డివి నారాయణలను ఎన్నుకున్నారు.

# పట్టణ సమగ్రాభివృద్ధికి పార్టీలకతీతంగా సహకరించాలి

### మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణ సమగ్రాభివృద్ధికి కౌన్సిల్ సభ్యులందరు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కోరారు. చైర్‌పర్సన్ చిలుకూరి సుధాబాలకృష్ణ అధక్షతన మంగళవారం కౌన్సిల్ సమావేశం నిర్వహించగా ఆయన మాట్లాడుతూ 21 అంశాలతో కూడిన ఎజెండాకు కౌన్సిల్ ఆమోదం తెలిపిందన్నారు. ప్రతిపక్ష పార్టీ బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు మాట్లాడుతూ అధికార పార్టీ కౌన్సిలర్ల వార్డులకే ప్రాధాన్యతినిస్తున్నారని, తొలి సమావేశంలో ప్రతిపాదించిన అంశాలను నేటికి పరిష్కరించలేదన్నారు. కాంగ్రెస్ కౌన్సిలర్ల వార్డులోని డ్రైనేజీల్లో సిల్ట్ తీసేందుకు లక్ష చొప్పున కేటాయింపులు జరిగి, బీఆర్‌ఎస్ పార్టీ కౌన్సిలర్ల వార్డులను నిర్లక్ష్యం చేస్తూ ఎజెండా రూపొందించడాన్ని నిరసిస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు. సమావేశంలో వైస్ చైర్‌పర్సన్ గుడిపాటి శిరీష, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే లబ్ధి చేకూరుస్తున్నారు**

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే లబ్ధి చేకూర్చడం సరికాదని బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, అన్నభీమోజు నాగార్జునచారి, కౌన్సిలర్లు పెద్ది శ్రీనివాస్‌గౌడ్, ఎండి.ఇలియాస్ అన్నారు. మంగళవారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నుంచి వాకౌట్ చేసిన అనంతరం బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు పార్టీ నాయకులతో కలిసి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి మాట్లాడారు. పట్టణంలో పరిపాలన కుంటుపడిందని, అధికార పార్టీ పెద్దల నిర్లక్ష్యంతో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ప్రశాంతంగా, సస్యశ్యామలంగా ఉన్న పట్టణాన్ని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సమస్యల సుడిగుండంలా మార్చిందన్నారు. ప్రజలకు మేలు చేయాల్సిన ప్రజాప్రతినిధులు, అధికారులు ఇష్టానుసారంగా తమకు లబ్ధి చేకూరేలా వ్యవహరిస్తున్నారని అన్నారు. సాగర్‌రోడ్డు విస్తరణ అస్తవ్యస్తంగా మారిందని, పట్టణంలో డివైడర్లను అనాలోచితంగా తొలగించగా వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను అధికార పార్టీ కార్యకర్తలకే అందించేందుకు జాబితా సిద్ధం చేశారని, కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్నవారికి పింఛన్ల దరఖాస్తులనే ఆన్‌లైన్ చేశారని ఆరోపించారు. అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకోని తమ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను కొద్దిమందికే అందిస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించాలని, అందరికి సమన్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కార్యాలయం ఎదుట గంటపాటు బైఠాయించిన నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి ఎండి.షోయబ్, కౌన్సిలర్లు తిరుమలగిరి వజ్రం, గుడిసె జానకమ్మ, ఎర్రమళ్ల దినేష్, ఎర్ర ఏసు, సీత, లక్ష్మి, వేణు, రాంబాబు, మాజీద్, చీదర్ల శ్రీను, శ్రవణ్, దుర్గాప్రసాద్, రాజు పాల్గొన్నారు.



## నిందితులను కఠినంగా శిక్షించాలి : మల్లెపల్లి ఆదిరెడ్డి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** : హైదరాబాదు నగరంలోని మాసబ్ ట్యాంక్ ప్రాంతంలో ఈనెల 23న సీనియర్ న్యాయవాది ఖాజా మొయిజుద్దీన్ అత్యంత దారుణంగా హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఐఏఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెపల్లి ఆదిరెడ్డి,రాష్ట్ర నాయకులు మునగాల నారాయణరావు,గుండె వెంకటేశ్వర్లు ఓసంయుక్తంగా డిమాండ్ చేశారు.గత కొంతకాలంగా న్యాయవాదులపై హత్యా ప్రయత్నాలు,హత్యలు జరుగుతూ ఉండ డం బాధాకరమైన విషయం అని పేర్కొన్నారు.ప్రభుత్వాలు ఇలాం టి దుశ్చర్యలు పునరావృతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని,దీనిపై పోలీసు వ్యవస్థ తీవ్రంగా స్పందించి, నిష్పక్షపాతంగా దర్యాప్తు నిర్వహించి తక్షణమే నిందితులను గుర్తించి వారికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని వారు తెలియజేశారు. న్యాయవాదులపై జరుగుతున్న వరుస దాడులు కేవలం వ్యక్తుల మీద జరిగిన దాడులుగా పరిగణించకూడదని, న్యాయ వ్యవస్థ పైన,వ్యక్తి స్వేచ్ఛ పైన,సాక్షాత్తు భారత రాజ్యాంగం పైన జరిగే దాడులుగా పరిగణించాలని, అదేవిధంగా ఇటీవల అసెంబ్లీలో పాస్ అయిన న్యాయవాదుల రక్షణ చట్టం బిల్లును తక్షణమే అమ లు చేసే విధంగా చర్యలు చేపట్టాలని వారు కోరారు.ఈ సందర్భం గా ఖాజా మొయిజుద్దీన్ హత్యను ఐఏఎల్ తరఫున తీవ్రంగా ఖండిస్తు,తీవ్ర సంతాపాన్ని,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కట్టా అనంతరెడ్డి,బొమ్మరబోయిన వెంకన్న,గుర్రం వెంకటరెడ్డి,బరిగల వెంకటేష్‌లుపేర్కొన్నారు.



## జర్నలిస్టుల సంకేమానికి ఐజెయు కృషి

**ప్రజాపక్షం/కోదాడ:** జర్నలిస్టుల సంక్షేమానికి టియూడబ్ల్యూజె, ఐజేయు కృషి చేస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కోలా నాగేశ్వరావు అన్నారు. మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలో నిర్వహించిన జర్నలిస్టు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండల స్థాయి రిపోర్టర్లు ఎదురుకుంటున్న సమస్యల పరిష్కారానికి సంఘం పాటుపడుతుందన్నారు. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా సంఘ సభ్యత్వ నమోదుకు మంచి స్పందన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బాదే రాము, కోట రాంబాబు, ఎం.డి అఫ్జల్, ములుగురి శ్రీనివాస్, కట్టేకోల గోవిందు, మోలూగూరు గోపిలు పాల్గొన్నారు.

## నాగుపడిగ బహూకరణ



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** మండలంలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసిన శ్రీ ఆది వరహా లక్ష్మి నర్సింహ స్వామి వేణుగోపాలస్వామి వారి దేవస్థానం కోలువైన దక్షణ భారతదేశంలోనే రెండవ అతిపెద్ద శ్రీ అనంత పద్మనాభస్వామి వారి 24 అడుగుల ఏకశిల విగ్రహానికి సుమారు 96000 విలువ గల ఇత్తడి ఏడు శిరసుల నాగపడిగ, స్వామి వారి పాదాలను మిర్యాలగూడెంకు చెందిన రాయపూడి ఉమా శేఖర్, ధర్మపత్ని భవాని దంపతులు ఏరువాకుల గోత్రికుల సంయుక్తంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహణ అధికారి ఎంపి లక్ష్మణరావు, ఆలయ చైర్మన్ యరగాని బిక్షంగౌడ్, ధర్మకర్తలు ఆలయ అర్చకుల ముడుంబై హరిష్‌కుమారచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అందజేత

**ప్రజాపక్షం/నడిగూడెం:** మండల కేంద్రానికి చెందిన గ్రామీణ వైద్యులు కందాల కృష్ణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని ఆదుకునేందుకు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతుని కుటుంబ సభ్యులకు 25వేల రూపాయల నగదును మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దున్న శ్రీనివాస్, ఉప సర్పంచ్ నాగరాజు, వార్డు సభ్యులు బాణాల సతీష్, గుండు మహేందర్ ప్రసాద్, కాసాని మాధవి, గోపినాథ్, షేక్ నాజీయా రియాజ్, పల్లపు శ్రీనివాస్, గుండు శ్రీనివాస్, బోళ్ల నర్సిరెడ్డి, వీరాంజనేయ స్వామి, ఆలయ చైర్మన్ పందిరి వెంకటరెడ్డి పాల్గొన్నారు.



# గత అనుభవాల నుండి పాఠాలు నేర్చుకోండి



**సూర్యాపేట జిల్లా ఎస్‌పి కె. నర్సింహా**

ప్రజాపక్షం/కోదాడ: అలవాటుగా నేరాలకు పాల్పడితే పిడి యాక్ట్ నమోదు చేస్తామని, జిల్లా బహిష్కరణకు చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్‌పి కె.నర్సింహా హెచ్చరించారు. కోదాడ పట్టణ కేంద్రంలోని కాశీనాథ పంక్షన్ హాల్‌లో కోదాడ డివిజన్ స్థాయి పాత నేరస్తులకు గంజాయి కేసుల్లో ఉన్న నిందితులకు సస్పెక్ట్ షీటర్స్‌కు నిర్వహించి పరివర్తన, సత్ప్రవర్తన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నేరాలకు పాల్పడితే సమాజంలో వ్యక్తిగత గౌరవం తగ్గుతుందని, క్షణికావేశంతో నేరాలకు, దాడులకు పాల్పడితే భవిష్యత్‌లో సమస్యలు తప్పవని, నేరానికి పాల్పడితే ఏనాటికైన చట్టపరమైన కఠిన శిక్షలు పడతాయని తెలిపారు. చిన్న చిన్న తప్పులు నేరాలు చేసి జైలు పాలవకుండా జీవితాన్ని అస్వాదించాలని, కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని తెలిపారు. గంజాయి లాంటి మాదకద్రవ్యాల మత్తులో అకృత్యాలకు, అసాంఘిక చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు.

**బక్రీదు పండుగ త్యాగాలకు ప్రతీక**

ముస్లీం సోదరులు జరుపుకునే బక్రీద్ పండుగ త్యాగాలకు, మత సామరస్యానికి ప్రతీక అని ముస్లీం సోదరులకు ఎస్‌పి కె.నర్సింహా శుభాకాంక్షలు తెలిపారు. హింసకు తావులేకుండా అన్ని మతాల వారు కలిసి పండుగ జరుపుకోవాలని తెలిపారు. అక్రమంగా గోవులను హింసకు గురి చేయకుడదని అన్నారు. కోదాడ డివిజన్ డిఎస్‌పి శ్రీనివాసరెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ రామారావు, కోదాడ పట్టణ ఇన్స్‌పెక్టర్ శివశంకర్, మునగాల సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామకృష్ణారెడ్డి, హుజూర్‌నగర్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ చరమందరాజు, డివిజన్‌లో పనిచేస్తున్న ఎస్‌ఐలు పరమేష్, అజయ్‌కుమార్, నవీన్‌కుమార్, సుధీర్ కుమార్, హనుమా, సతీష్‌రెడ్డి, కోటేష్, అజయ్, గోపాల్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# బిఆర్ఎస్ సర్పంచుల పెండింగ్ బిల్లులు నిలిపివేయడం దారుణం

**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ నియోజకవర్గంలో రాజకీయ కక్షతో బిఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచుల నిధులు నిలిపివేయడం, అత్యంత బాధకరమని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పేర్కొన్నారు. మంగళవారం తక్షణమే నిధులు విడుదల చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు సర్పంచులు, నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ప్రత్యక్షంగా ఎన్నుకున్న సర్పంచ్ లపై అధికార ప్రభుత్వం రాజకీయ వివక్షతో నిధులు మంజూరు చేయకపోవడం శోచనీయమన్నారు. గ్రామాలలో పారిశుద్యం తాగునీరు మౌళిక వసతుల పనులకు పెండింగ్ నిధులు మంజూరు చేయాలని ఆయన కలెక్టర్‌ను కోరారు. గ్రామాల అభివృద్ధికి అత్యవసర బడ్జెట్ కేటాయించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో అధిక సంఖ్యలో బిఆర్ఎస్ మద్దతు దారులు గెలిచినప్పటికీ కేవలం రాజకీయ కక్షతో ఆయా గ్రామాలకు మంజూరు కావాల్సిన నిధులను ప్రభుత్వం నిలిపివేయడం రెండున్నర సంవత్సరాలు దాటుతున్నప్పటికీ గ్రామాభివృద్దిని



గ్రామాల అభివృద్దిని పట్టించుకోవడం లేదని విమర్శించారు. వీధి దీపాలు ట్రాక్టర్ డీజిల్ వంటి కనీస అవసరాలకే నిధులు లేక పల్లెలు దినావస్థకు చేరుకున్నాయన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులను రాజకీయ కారణాలతో ఇబ్బంది పెట్టడం అంటే ప్రజల తీర్పును అవమానించటమేనని అన్నారు. తక్షణమే సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని ఆయన కలెక్టర్‌ను కోరారు. ఆయన వెంట సుంకర అజయ్‌కుమార్, కందిబండ సత్యనారాయణ, బట్టు శివాజీనాయక్, తొగరు రమేష్, కోల ఉపేందర్, నర్సిరెడ్డి, శీలం సైదులు, జానకి రామచారి, భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా లింగమంతుల స్వామి జాతర

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ (ఆత్మకూర్(ఎస్)) :** యాదవుల ఆరాధ్య దైవం శ్రీలింగమంతుల స్వామి జాతర ఆత్మకూర్(ఎస్) మండలంలోని గట్టికల్ గ్రామంలో జాతర కమిటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ జాతరకు ముఖ్య అతిధిగా ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి హాజరై స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన పెద్దలు ఇటువంటి ఆధ్యాత్మిక విధానాలను మనకు అందించడం ద్వారా ప్రజల్లో భక్తి, ప్రేమ, శాంతి కలిగి ఒకరిని ఒకరు గౌరవించుకుంటూ సన్మార్గంలో నడిచేందుకు ఉపకరిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కోన అయోధ్య, సంధ్యాల వెంకటేశ్వర్లు, సామ సత్తిరెడ్డి, నారగని లింగయ్య, కోన శ్రీను, కోన రాజా, తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, భూతం లింగయ్య, శిగ నాగమణి శ్రీను పాల్గొన్నారు.



## బెల్లి లలిత త్యాగం చిరస్మరణీయం

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** తెలంగాణ ఉద్యమ గాయని గా తర్వాత ప్రజా కళాకారిణిగా గుర్తింపు పొందిన బెల్లి లలిత 27వ వర్ధంతిని బి సి సంఘం ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బిసి నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షను తన పాటల ద్వారా ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప ప్రజా గాయని బెల్లి లలితని కొనియాడారు. అనగారిన వర్గాల సమస్యలు, సామాజిక అన్యాయాలపై, ఆమె గలమెత్తి ప్రజలలో చైతన్యం నింపారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం మండల అధ్యక్షుడు కొప్పు రామకృష్ణ, బైకని నరేందర్ యాదవ్, అందే నరేష్, అంతటి స్వామి, గోపాల్, లచ్చయ్య నిర్వహించడం ఒక మంచి తదితరులు పాల్గొన్నారు.





## సర్వాంగ సుందరంగా మారబోతున్న భువనగిరి

**ప్రజాపక్షం/భువనగిరి :** సర్వాంగ సుందరంగా భువనగిరి పట్టణం మారబోతుందని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం భువనగిరిలోని నల్లగొండ చౌరస్తా నుండి హైద్రాబాద్ చౌరస్తా వరకు రోడ్డు విస్తరణ పనులకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానిక కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్ ప్రకారం 100 ఫీట్ల రోడ్డు ఉన్నప్పటికీ ప్రజలకు ఇబ్బంది కలగకుండా చేస్తున్నామని, పూర్తి స్థాయిలో నష్టపోయిన వారికి తగు విధంగా న్యాయం చేస్తామని చెప్పారు. భువనగిరి పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని దానికి ప్రజలంతా సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, వైస్ చైర్ పర్సన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ, మాజీ మునిసిపల్ చైర్మన్లు పోతంశెట్టి వెంకటేశ్వర్లు, బర్రె జహంగీర్, మునిసిపల్ కమిషనరు, కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షులు కూర వెంకటేష్ పాల్గొన్నారు.

## పట్టా పాస్‌బుక్ ఉన్న ప్రతీ రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** పట్టా పాస్ పుస్తకం కలిగి ఉన్న ప్రతి రైతు తప్పని సరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని హుజూర్‌నగర్ సహాయ వ్యవసాయ సంచాలకులు రవి అన్నారు. మంగళవారం నేరేడుచర్ల మండలం దాసారం గ్రామంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రత్యేక క్యాంపు నిర్వహించారు. ఈసందర్భంగా రైతులందరికి ఫార్మర్ రిజిస్ట్రేషన్‌పై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులందరూ నిర్లక్ష్యం వహించకుండా ఫార్మర్ రిజిస్టేషన్ చేయించుకోవాలన్నారు. యూరియా యాప్ త్వరలో ఆప్‌డేట్ అవుతుందన్నారు. గత సీజన్‌లో పట్టా పాస్ బుక్, ఆదార్‌కార్డు ద్వారా యూరియా కొనుగోలు జరిగిందన్నారు. కాని ఈ సీజన్‌లో కేవలం ఫార్మర్ రిజిస్టేషన్ ఐడితో మాత్రమే ఆన్‌లైన్ బుకింగ్ చేసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జావేద్, ఎఈవోలు సంధ్య, చిల్లేపల్లి పిఎసిఎస్ సిబ్బంది సౌజన్య, గ్రామ సర్పంచ్ వీరారెడ్డి, రామిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## బాల్యవిహహాలు నేరం

**ప్రజాపక్షం/చింతలపాలెం :** బాల్యవివాహాలు చేయడం నేరమని ఉపసర్పంచ్ మేడిశెట్టి నరసింహారావు అన్నారు. మంగళవారం మండలంలోని గుడిమల్కాపురం గ్రామంలో బాల్యవివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలు పౌష్టికాహారం తీసుకుంటూ ఆరోగ్యంగా ఉండాలన్నారు. చదువులపై దృష్టి పెట్టి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. బాల్య వివాహాలు చేయరాదని ఎవరైనా వివాహాలు చేసేందుకు ప్రయత్నిస్తే టోల్ ఫ్రీ నంబర్ 1098కి కాల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గుండారపు వెంకటరమణ, దాసు, వెంకయ్య, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సరిత, పంచాయితీ కార్యదర్శి అనిత కుమారి, అంగన్‌వాడీలు, విఓఏలు, కిషోర బాలికలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## ఉల్లాస్ కార్యక్రమం

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఉల్లాస్ కార్యక్రమం, పట్టణ సమాఖ్య సర్వసభ్య సమావేశాలపై అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, వైస్ చైర్మన్ నూకల సందీప్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. నిరక్షరాస్యత నిర్మూలన, ప్రతి ఒక్కరికి ప్రాథమిక విద్య అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉల్లాస్ కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. సమాజంలో విద్యపై అవగాహన పెంపోందించడంలో ఎఎల్ఎఫ్, ఓబి, ఆర్పీలు కీలకపాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ రమేష్‌నాయక్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ రేణుక, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ఎఎల్ఎఫ్, ఓబి, ఆర్‌పి లు, మహిళ సంఘాల సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## త్యాగాలు కమ్యూనిస్టులకే సాధ్యం

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** పేద ప్రజల పక్షాన పోరాటాలు చేయాలన్న, ఎన్ని త్యాగాలు చేయాలన్న ఆది కమ్యూనిస్టులకే సాధ్యమని సిపిఐ (ఎం) పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం అమర వీరుల భవన్ పులిచింతల వెంకటరెడ్డి మూడవ వర్ధంతి సందర్భంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పులిచింతల లక్ష్మి, వట్టెపు సైదులు, పోసనబోయిన హుస్సేన్, రేపాకుల మురళి, తురక వీరయ్య, చిన వీరమల్లు, పాశం వెంకటనారాయణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రైతులు భవిష్యత్తులో ప్రభుత్వ సబ్సిడి విత్తనాలు, ఎరువులతోపాటు పంటల బీమా, రైతు భరోసా, పీఎం కిసాన్ వంటి పథకాలు నిరంతరాయంగా పొందాలంటే వెంటనే ఫార్మర్ రిజిస్ట్రి పూర్తి చేసుకోవాలని ఇన్‌చార్జి ఏడీఏ రుషేంద్రమణి కోరారు. మంగళవారం ఆమె స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను రైతువేదికలో ఏఈవోల ద్వారా కాని మీసేవా కేంద్రాల్లోనైనా నమోదు చేసుకోవాలన్నా. నమోదు కోసం రైతులు తమ వెంట పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్‌కార్డు, బ్యాంక్ ఖాతా జీరాక్స్ పత్రాలను తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో ఏఈవోలు గోపి, రమేష్, షఫి తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీలకు ఉచిత కోచింగ్

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** యూపిఎస్‌సి సిఎస్ఈ 2027 పరీక్ష కోసం మైనారిటీ అభ్యర్థులకు తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ ఇవ్వనున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి టి.విజయేందర్ రెడ్డి తెలిపారు.ముస్లింలు,క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీలకు చెందిన డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులు.కోచింగ్‌లో మహిళలకు 33.33 ,వికలాంగులకు 5 సీట్లు రిజర్వ్ చేశారు. ప్రవేశం పూర్తిగా మెరిట్ ఆధారంగా ప్రవేశ పరీక్ష ద్వారా ఉంటుంది.ఆసక్తి గల అభ్యర్థులు వెబ్‌సైట్‌లో ఈనెల 31లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.ప్రవేశ పరీక్ష జూన్ 14 నల్లగొండలోని టీజీఎంఆర్ఈఐఎస్ పాఠశాలలో నిర్వహిస్తారు.అర్హులైన మైనారిటీ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారి కోరారు.

# లలితక్క త్యాగం యావత్ తెలంగాణ సమాజం ఎల్లప్పుడూ కీర్తించేలా ఉంటుంది

**భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** తెలంగాణ ఉద్యమ సాంస్కృతిక శిఖరం, అమర వీరురాలు బెల్లి లలితక్క త్యాగం యావత్ తెలంగాణ సమాజం ఎల్లప్పుడూ కీర్తించేలా ఉంటుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కొనియాడారు. మంగళవారం భువనగిరి పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద బెల్లి లలితక్క విగ్రహ నిర్మాణానికి ఆయన ఘనంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భువనగిరి వచ్చినప్పుడు కూడా లలితక్క పోరాటాన్ని, ఆమె త్యాగాన్ని ప్రత్యేకంగా స్మరించుకున్నారని గుర్తుచేశారు. పార్టీలకు అతీతంగా, కుల సంఘాలు, ప్రజా నాయకులు, ఉద్యమకారులు, లలితక్క అభిమానులు అందరూ కలిసికట్టుగా చేసిన కృషి వల్లే ఈ రోజు శంకుస్థాపన సాధ్యమైందని ఆయన అభినందించారు. భువనగిరి ప్రజల 27 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ, కల ఈ రోజుతో నెరవేరిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. బెల్లీ లలితక్కతో అమరులైన ఐదు కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో




భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవి కుమార్, వైస్ చైర్మన్ పోతంశట్టి మంజుల వేంకటేశ్వర్లు, గ్రంథాలయ చర్మెన్ ఆవైస్ చిస్తి, భువనగిరి మున్సిపల్ కౌన్సిలర్లు తుమ్మేటి పాండు,తోటకూర విజయలక్ష్మి వెంకటేష్, బర్రె పూజిత జహంగీర్ , గుర్రాల సంతోష శ్రీనివాస్, కుక్క దువ్వ పద్మా సోమయ్య, చీమల రాజు, బింగి నరేష్, బొంత నర్సింగరావు, పోలిశెట్టి అనిల్, బురాన్,జలిగం విఘ్నేష్, జంగిటి వినోద్, పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ విగ్రహ కమిటీ సమన్వయ కర్తలు బెల్లి లలితక్క కుమారుడు సూర్య ప్రకాష్, జన్ని వెన్నెల, నరాల నిర్మల వెంకట స్వామి పాల్గొన్నారు.

# పండించిన ప్రతి గింజా కొనేవరకు వదిలిపెట్టం



**బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి**

**ప్రజాపక్షం/భువనగిరి :** పండించిన ప్రతి గింజా కొనేవరకు వదిలిపెట్టం అని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం భువనగిరి మండలం వడపర్తి గ్రామంలో భారతియా జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ అధ్యక్షాతనా మీడియా సమావేశం నిర్వహించారు. జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య అతిథి శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ధాన్యం, మొక్కజొన్న, పొద్దుతిరుగుడు పంటలను చివరి గింజ వరకు కొనేవరకు ప్రభుత్వాన్ని వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు. 'రైతు గోస.. భాజపా భరోసా' పేరుతో చేపట్టిన బస్సు యాత్ర మంగళవారం యాదాద్రి జిల్లా వడపర్తి కి చేరుకున్న సందర్భంగా, రాష్ట్రంలో 80% కొనుగోళ్లు పూర్తయ్యాయని ముఖ్యమంత్రి గొప్పలు చెబుతున్నారు. కానీ వాస్తవానికి క్షేత్రస్థాయిలో 25% కూడా కొనుగోలు జరగలేదు. దళారుల చేతిలో రైతులు దారుణంగా మోసపోతున్నారని, కావాలనే కొనుగోళ్లను మూడు వారాలు ఆలస్యం చేశారన్నారు. వర్షాలకు ధాన్యం తడిసి పాడైపోతే, ఆ నెపం ప్రకృతి మీద నెట్టేసి చేతులు దులుపుకోవాలన్నదే ఈ ప్రభుత్వ కిరాతక ఆలోచన. రైతులకు మేమున్నామని భారతీయ జనతా పార్టీ పూర్తి భరోసా ఇస్తోందని చెప్పారు. కల్లాల్లో ఉన్న ఆఖరి గింజ కొనుగోలు చేసే వరకు రైతుల పక్షాన బిజెపి పోరాడుతూనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎంపీ గోదాం నగేష్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎమ్మెల్యేలు కాటేపల్లి వెంకటరమణారెడ్డి, పైడి రాకేష్ రెడ్డి , సూర్యనారాయణ, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బస్వ లక్ష్మీ నర్సయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర నర్సయ్య గౌడ్, కసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు వేముల అశోక్, గౌతమ్ రావు, రాష్ట్ర అధికార ప్రతినిధి తాడూరి శ్రీనివాస్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణ్ రెడ్డి పాల్గొన్నారు.

# భువనగిరిలో బెల్లి లలిత విగ్రహ ప్రతిష్టాపన...

**ప్రజాపక్షం/భువనగిరి :** తెలంగాణ మలిదశ ఉద్యమకారిని తెలంగాణ గాన కోకిల బెల్లి లలిత విగ్రహ ప్రతిష్టాపన ప్రారంభోత్సవ కార్యక్రమం వందలాది తెలంగాణ ఉద్యమకారులు బెల్లి లలిత అభిమానుల భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించుకోగలిగామని పలువురు తెలిపారు. మంగళవారం భువనగిరిలో స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్టాపన పునాది రాయి వేయడం తెలంగాణ ఆకాంక్షలకు ప్రతీకగా ఉద్యమకారులు భావిస్తున్నారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలకు ప్రతీకంగా కార్యక్రమం నిర్వహణ జరిగింది ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ బెల్లి లలిత ఆశయ సాధన కోసం మనమంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి బెల్లి చంద్రశేఖర్ అధ్యక్షత వహించగా సమావేశంలో సామ మల్లారెడ్డి, బత్తులసిద్దేశ్వర్,ముక్క జాగృత్,బద్దుల అఖిల్ చంద్ర, అంబర్పేట్ శ్రీనివాస్ యాదవ్, షేక్ హమీద్ పాశ,బత్తుల శ్రీనివాస్ యాదవ్,అచ్చిన శ్రీనివాస్ బహుజన, బట్టు రామచంద్రయ్యా,కావలి యాదయ్య, గొల్ల కురుమ డోలు దెబ్బ,శ్రీ కృష్ణ యాదవ సంఘం, తెలంగాణ ప్రజా ఫ్రంట్, తెలంగాణ ఉద్యమకారుల వేదిక, కులసంఘాలు, ప్రజాసంఘాలు, రాజకీయపార్టీలకు అతీతంగా అందరూ పాల్గొన్నారు.






## మహిళా సమాఖ్య భవన నిర్మాణాల్లో నాణ్యత పాటించాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** నూతనంగా నిర్మించ తలపెట్టిన వీవో మహిళా సమాఖ్య భవనాల నిర్మాణ పనులను ఎలాంటి రాజీ లేకుండా అత్యున్నత నాణ్యత ప్రమాణాలతో వేగంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన మండలంలోని చింతపల్లిలో వీవో భవనానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు. మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించడానికి ప్రభుత్వం అనేక రాయితీ పథకాలను ప్రవేశపెడుతంపదని, వాటన్నింటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళల సామాజిక, ఆర్థిక వికాసానికి తమ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో వీవోలు, సర్పంచ్‌లు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతీ ఒక్కరూ పాటుపడాలి



**ప్రజాపక్షం/చండూరుః** బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని పుల్లెంల సర్పంచ్ ముక్కాంల వెంకన్న యాదవ్ గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. జాతీయ బాలికా దినోత్సవ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా బేటి బచ్చావో...బేటీ పడావో నినాదంతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామ చైల్డ్ ప్రోటక్షన్ కమిటీ మీటింగ్ సర్పంచ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సర్పంచ్ ముక్కాంల వెంకన్న యాదవ్ మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ చెడుబుద్ది ఊషయ్య, గ్రామ పంచాయితీ కార్యదర్శి ప్రభువర్ధన్ రెడ్డి,ఆశా మరియమ్మ , అంగన్వాడీ టీచర్లు ధనలక్ష్మి, లక్ష్మమ్మ ,బి.ధనలక్ష్మి, వార్డు మెంబర్లు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉమ్మడి నల్లగొండ జిల్లా సాహిత్య చరిత్ర నిర్మాణానికి కసరత్తు ప్రారంభం

**ప్రజాపక్షం/చండూరుః** ఉమ్మడి నల్లగొండ జిల్లా సాహిత్య చరిత్రను సమగ్రంగా పుస్తక రూపంలో తీసుకురావడానికి ప్రత్యేక సమాచార సేకరణ కార్యక్రమం చేపట్టినట్లు చండూరు పట్టణానికి చెందిన తెలుగు సాహిత్య పరిశోధకులు ,అధ్యాపకులు డాక్టర్ ఇడికోజు శ్రీనివాసాచారి తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని నల్లగొండ , సూర్యాపేట , యాధాద్రి భువనగిరి జిల్లాలకు చెందిన రచయితలు .కవులు ,పరిశోధకులు ,సాహిత్యాభిమానుల వివరాలను సేకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రాంతీయ సాహిత్య చరిత్రను భవిష్యత్ తరాలకు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభినట్లు డాక్టర్ ఇడికోజు శ్రీనివాసాచారి తెలిపారు. రచయితలు ,కవులు తమ వివరాలతో పాటు తమకు తెలిసిన ఇతర రచయితల సమాచారాన్ని కూడా అందించి ఈ సాహిత్య చరిత్ర నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. సమాచారం అందించడానికి ఈ నెల 31వ తేదీ వరకు అవకాశం ఉన్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు డాక్టర్ ఇడికోజు శ్రీనివాసాచారి మోబైల్ నెంబర్ 9885349305 ను సంప్రదించాలని సూచించారు.

## 30న ప్రత్యేక ప్రజావాణి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ప్రత్యేక ప్రజావాణి దివ్యాంగులకు మరియు వయోవృద్ధులకు నిర్వహిస్తున్నటువంటి ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి తెలిపారు.ప్రజా పాలప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా దివ్యాంగుల,వయోవృద్ధుల కొరకు ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఇట్టి అవకాశాన్ని జిల్లాలోని వయోవృద్ధులు దివ్యాంగులు వినియోగించుకోవాలని ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** పట్టణంలోని మిర్యాలగూడ రోడ్డులో డైట్ కాలేజ్ సమీపంలో మంగళవారం బైక్ అదుపుతప్పి ఒకే కుటుంబానికి చెందిన నలుగురు తీవ్రంగా గాయపడ్డారు.సమాచారం అందుకున్న నల్లగొండ108 సిబ్బంది రాధ,వెంకటయ్య ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించి నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఒకే బైక్‌పై నలుగురు ప్రయాణించడమే ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా తెలుస్తోంది. క్షతగాత్రులకు ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.

## 108 నేషనల్ పైలట్ డే వేడుకలు




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:**108 నేషనల్ పైలట్ డే సందర్భంగా మంగళవారం స్థానిక 108 కార్యాలయంలో ఉమ్మడి జిల్లా 108 అంబులెన్స్ సేవల ప్రోగ్రాం మేనేజర్ సలీం ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు.మేనేజర్ సలీం మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో చాకచక్యంగా డ్రైవింగ్ చేస్తూ పేద ప్రజలను ఆసుపత్రులకు తరలిస్తున్న 108 పైలట్ల సేవలను అభినందించారు.కార్యక్రమంలో జిల్లా మేనేజర్ ప్రదీప్,పైలట్లు వెంకటయ్య,కోటేష్, మహేష్,చంద్రశేఖర్ రెడ్డి,సతీష్ పాల్గొన్నారు.

## నాసికరం విత్తనాలు అమ్మితే చర్యలు

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** రైతులకు నాసికరం విత్తనాలు అమ్మితే అలాంటి డీలర్ల పై కఠిన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ సిఐ గౌస్ పాషా విత్తన డీలర్లను హెచ్చరించారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో విత్తన దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు చేశారు. దుకాణాలలో అందుబాటులో ఉన్న విత్తనాలకు సంబంధించి అన్ని రశీదులను పరిశీలించారు. రైతులు విత్తనాలు కొన్నప్పుడు వారికి తప్పనిసరిగా రశీదు ఇవ్వాలని డీలర్లకు సూచించారు. లైసెన్స్ కలిగిన దుకాణాలలోనే విత్తనాలు కొనాలని రైతులకు సూచించారు. రాత్రి వేళలో గ్రామాల్లో తిరుగుతూ తక్కువ ధరకు విత్తనాలు అమ్మే వారి వద్ద విత్తనాలు కొని మోసపోవద్దని రైతులకు సూచించారు. డీలర్లు ప్రభుత్వ నిబంధనలు పాటించి విత్తనాలను అమ్మాలని అన్నారు. ఈ తనిఖీలలో ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి జానకి రాములు ఉన్నారు.



# నర్సు స్వర్ణలతపై చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఏరియా ఆసుపత్రిలో పని చేస్తున్న శానిటేషన్ కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్న నర్సు స్వర్ణలతపై చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన ఆర్డీవో రమణారెడ్డికి వినతిపత్రం అందించి మాట్లాడారు. మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిలో నర్సు స్వర్ణలత, సూపరింటెండెంట్ రంగయ్యల వేదింపులు తట్టుకోలేక శానిటేషన్ కార్మికులు ఆత్మహత్య చేసుకుంటామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రోజుకు కేవలం రూ.300 కూలి పొందుతున్న కాంట్రాక్ట్ కార్మికుల సెలవులపై ఆంక్షలు విధిస్తూ రూల్స్‌కు భిన్నంగా కార్మికుల జీతాల్లో కోత విధిస్తున్నారని దుయ్యబట్టారు. ల్యాబ్ టెక్నిషియన్లను, ఆరోగ్యశ్రీ సిబ్బందిని, ఓపీ రాసే వారిని టార్గెట్ చేస్తూ స్వర్ణలత మానసికంగా వేధిస్తుందని, తనను ఎవరూ ఏం చేయలేరంటూ బెదిరింపులకు దిగుతుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కార్మికుల హక్కుల కోసం యూనియన్లు పెట్టుకని పోరాడాలని చెబుతుంటే దానికి భిన్నంగా ఇక్కడ మేడే జెండా ఎగురవేయకుండా కార్మికులను ఆపడం దారుణమన్నారు. ఆసుపత్రిలో స్థానికులను కాదని కుర్ర సైదులు, నాగరాజుల సహకారంతో ఒకే కుటుంబానికి చెందిన 16 మందిని అక్రమ పద్ధతిలో చేర్చుకున్నారని ఆరోపించారు. ఉన్నతాధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకపోవడంతోనే నేరుగా ఉన్నతాధికారులకు వినతులు అందిచామన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విచారణ జరిపి నర్సు స్వర్ణలతపై సస్పెన్షన్ వేటు వేయాలని కోరారు. గువ్వల మట్టయ్య, షమీం ఉన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనతోనే మహిళా సాధికారత



**ప్రజాపక్షం/మునగాల :** బాల్య వివాహాల నిర్మూలనతోనే మహిళా సాధికారత సాధ్యమని జిల్లా మహిళా సాధికారత కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ చైతన్య అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక మహిళా వారోత్సవాలలో భాగంగా మునగాల గ్రామ పంచాయితీ కార్యాలయంలో బాల్య వివాహాల నిర్మూలనపై మంగళవారం మహిళా శిశు సంక్షేమ శాఖ అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శ్రీలత, ఐసిపిఎస్ విద్యాసాగర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజానికి శాపంగా మారిన బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందన్నారు. చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేయడం వల్ల బాలికలు శారీరకంగా, మానసికంగా తీవ్రమైన ఇబ్బందులకు గురవుతారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రమీల శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శి చంద్రశేఖర్, వినోద్, అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు, కిషోర బాలికలు పాల్గొన్నారు.

# వర్షపు నీటిని ఒడిసి పడదాం- భూగర్భ జలాలు పెంపొందిద్దాం



**ప్రజాపక్షం/నాంపల్లి:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నాంపల్లి మండలంలోని 32 గ్రామ పంచాయతీల్లో "జల సంచాయ్ జన్ భగీదారి" కార్యక్రమం కళాజాత బృందాలతో నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వై. శేఖర్ రెడ్డి తెలిపారు.మంగళవారం నర్సింహులగూడెంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు ప్రతి రైతు తన భూమి చుట్టూ ఉపాధి హామీ నిధులతో వరద కట్టలు, నీటి నిల్వకు పత్తి కుంటలు నిర్మించుకోవాలని సూచించారు. ప్రతి ఇంటికి రూ.6,200తో ఇంకుడు గుంత తవ్వుకోవాలన్నారు. ఈకేవైసీ పూర్తి చేసిన జాబ్ కార్డు దారులందరికీ పని కల్పిస్తున్నామని,మే 5 వరకు వేతనాలు చెల్లించామని తెలిపారు.వ్యక్తిగత మరుగుదొడ్లు లేనివారు పంచాయతీ కార్యదర్శికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ప్రభుత్వం రూ.10 లక్షలతో మంజూరు చేసిన గ్రామ సంఘ కార్యాలయ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు.వన మహోత్సవంలో భాగంగా అండతోటల పెంపకానికి ఆసక్తి ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలని, మార్కెట్ డిమాండ్ ఉన్నందున మునగ తోటల పెంపకాన్ని ప్రోత్సహించాలని సూచించారు.కార్యక్రమంలో ఎంపీవో సీహెచ్ మధు,ఎపిఒ గుంటుక వెంకటేశం, సర్పంచులు బిసు అరుణ,ఆకులపల్లి పర్వతాలు, సభావత్ వెంకన్న,పల్లె వెంకటేశ్ గౌడ్,సైదులు, శ్రీకాంత్, రమేష్,టెక్నికల్ అసిస్టెంట్లు అంజయ్య, భాస్కర్, గోపాల్, నాగయ్య,ఫీల్డ్ అసిస్టెంట్లు యాదగిరి,రామదాసు,సిసిలు శ్రీరాములు,వెంకన్న ఉపాధి హామీ కూలీలు మహిళ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# తుర్కలషాపురం గ్రామంలో పోషణ మేళా



**ప్రజాపక్షం/గుండాల;** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని తుర్కలషాపురం గ్రామంలో పోషణ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ లిల్లీ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని మహిళలందరూ పోషణాహారంపై తగు శ్రద్ధ వహించి తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహారాలను తీసుకోవాలని అన్నారు. పోషకాలు అధికాంగా ఉండే ఆకు కూరలు, మునగాకు, కరివేపాకు, పల్లీలు, బెల్లం, పాలు, పండ్లు తీసుకోవాలని సూచించారు. పిల్లలు బయట దొరికే జంక్ ఫుడ్స్‌ను తినకుండా తగు చర్యలు తీసుకోవాలని, మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. అనంతరం సూపర్‌వైజర్ షమీం, హెల్త్ సూపర్‌వైజర్ కరుణలు మాట్లాడుతూ బాల్య వివాహాలపై అవగాహన కల్పిస్తూ, మహిళలు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ఐరన్ పోలిక్, యాసిడ్ మాత్రలు వాడాలని సూచించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు భవాని, మంజుల, ఏఎన్ఎం దేవంద్ర, ఆశాకార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## రైతులను చిన్నచూపు చూస్తున్న ప్రభుత్వం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి అన్నదాతలను చిన్న చూపు చూస్తూ వారిని ఆర్థికంగా అణచివేసేందుకు కుట్రలు చేస్తుందని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. మంగళవారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంటలు కోసి నెల రోజులు గడుస్తున్నా పెట్టుబడి సాయం నిధులు నేటికి రైతుల ఖాతాల్లో జమ కాకపోవడంతో రైతులందరు ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని అన్నారు. జనవరి, ఫిబ్రవరి నెలల్లో అందాల్సిన సాయం రాక రైతులు అల్లాడిపోతుంటే వచ్చే జూన్ నెల నిధులు ఎప్పుడు ఇస్తారో చెప్పే నాథుడే కరువయ్యాడన్నారు. యూరియా సరఫరా కోసం తీసుకొచ్చిన అనాలోచిత అన్‌లైన్ పద్ధతి వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, ఎంతో మంది రైతుల ప్రాణాలు సైతం పోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గంగాధర్, ఉపేందర్, రమేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** ప్రమాదవశాత్తు కరెంట్ షాక్‌కు గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం రాత్రి మండల పరిధిలోని గుడితండా గ్రామంలో జరిగింది. పోలీసులు, మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గుడితండా గ్రామానికి చెందిన నేనావత్ చందునాయక్(52) చేపలు పట్టుకుంటు జీవనం సాగిస్తున్నాడు. ఎప్పటిలాగే సోమవారం చెరువులో చేపల వేటకు వెళ్ళి రాత్రి 7 గంటల సమయంలో ఇంటికి వచ్చి తడిసిన బట్టలను తన ఇంటి ఆరుబయట జే వైర్ పైఆరవేస్తుండగా ఆ వైరు గాలిదుమారానికి తన ఇంటికి కరెంట్ సరఫరా అయ్యే వైరుకు తాకడంతో కరెంట్ షాక్‌కు గురై కిందపడిపోయాడు. స్పృహ లేకపోవడంతో ఇరుగుపోరుగు వారు గమనించి అతన్ని దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు అప్పటికే చనిపోయాడని తెలిపారు. మృతుని కుమారుడయిన నేనావత్ ఆంజనేయులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అజ్మీరా రమేష్ తెలిపారు.

## బాల్య వివాహాలతో బతుకులు ఆగం



**ప్రజాపక్షం/గుండాల;** బాల్య వివాహాలతో మహిళల బ్రతుకులు ఆగమవుతాయని బాల్య వివాహాలను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ యాక్‌పాషా బేగం అన్నారు. మంగళవారం మండలంలోని అనంతారం గ్రామంలో బాల్య వివాహాల నిర్మూలన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ యాక్‌పాషా బేగం మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం వలన యుక్త వయస్సులోని బాలికలకు అవయవాలు సరైన రీతిలో ఎదుగుదల లేకపోవడం వలన వారికి పుట్టే పిల్లలు అంగవైకల్యం, మానసిక వైకల్యం ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. ఈ సమావేశంలో అంగన్‌వాడీ టీచర్లు ఉప్పలమ్మ, రేణుక, గర్భిణిలు, బాలింతలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యను పరిష్కరించిన ఎంఎల్‌ఏ బాలునాయక్

**ప్రజాపక్షం/నేరేడుగొమ్ము;** నేరేడుగొమ్ము మండల పరిధిలోని మొసనగడ్డతండా గ్రామ పంచాయతీలో తీవ్రమైన మంచినీటి సమస్యను గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో గ్రామస్థులు మంచి నీటి సమస్య పరిష్కారం కోసం దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ కు విన్నవించగా వెంటనే స్పందించి మండల పార్టీ అధ్యక్షులు లోకసాని కృష్ణయ్య చొరవతో మంచినీటి బోరును ఏర్పాటు చేసి గ్రామ ప్రజల దాహార్తిని తీర్చారు. తీవ్రమైన మంచి నీటి సమస్యను వెంటనే పరిష్కరించినందుకు ఎంఎల్‌ఏ బాలునాయక్‌కు గ్రామ పంచాయతీ తరుపున గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## డ్రైనేజీ పనులు ముమ్మరం

**ప్రజాపక్షం/నడిగూడెం:** మండల పరిధిలోని సిరిపురం గ్రామపంచాయతీ లో పారిశుద్ధ్య నిర్వహణ ప్రాధాన్యత ఇస్తూ డ్రైనేజీ పూడికతీత పనులను వేగవంతంగా చేపడుతున్నారు. గ్రామ సర్పంచ్ వెంపటి రామారావు, ఉప సర్పంచ్ కొత్తపల్లి రమేష్ స్వయంగా పనులు పరిశీలిస్తూ ఎక్కడ నీటి నిల్వ లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామంలో ప్రధాన కాలనీలలో డ్రైనేజీలలో పేరుకుపోయిన చెత్తను తొలగించారు. రానున్నది వర్షకాలం దృష్ట్యా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు సర్పంచ్ రామారావు తెలిపారు. గ్రామంలో పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు ప్రతి వార్డులో ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని ప్రజలు కూడా చెత్తను డ్రైనేజీలో వేయకుడదని అన్నారు.

## బెల్లి లలిత 27వ వర్ధంతి



**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** మండల కేంద్రంలోని యాదవ సంఘం అధ్యక్షులు రాసాల ప్రవీణ్ యాదవ్ ఆధ్వర్యంలో మలిదశ ఉద్యమకారురాలు బెల్లి లలిత 27వ వర్ధంతి బస్టాండ్ ఆవరణలోని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. బెల్లి లలిత ఆశయ సాధన కొరకై పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కట్ట ఉమాదేవి శ్రీకాంత్ గౌడ్, భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేష్ పైలెట్, పిఏసిఎస్ చైర్మన్ గుదే బాల నరసయ్య, ఉప సర్పంచ్ ఏలబోయిన జంగయ్య ముదిరాజ్, దంతపెల్లి వంశి రెడ్డి, మాజీ భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుశంగల సత్యనారాయణ, వార్డు సభ్యులు మల్లేష్ యాదవ్, బేతాళ బల నరసయ్య, షాదం భాస్కర్, బండి సంధ్యా నవీన్ గౌడ్, పర్రే రాజు, దేవస్థాన కమిటీ డైరెక్టర్ భైరబోయిన చంద్రయ్య యాదవ్ పాల్గొన్నారు

## వరి కొయ్యలు తగలబెడితే కఠిన చర్యలు



**ప్రజాపక్షం/వేములపల్లి:** పొలాల్లోని వరి కొయ్యలను తగలబెట్టిన రైతులు,గ్రామస్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలని సర్పంచ్ సందీప్ కుమార్ కోరారు.మంగళవారం మండల కేంద్రంలో ఆయన ఎస్ఐ వెంకటేశ్వర్లును కలిసి ఈమేరకు వినతిపత్రం అందజేశారు.అనంతరం సర్పంచ్ సందీప్ కుమార్ మాట్లాడుతూ వరి కొయ్యలు తగలబెట్టడం వల్ల పర్యావరణానికి హాని కలగడంతో పాటు భూసారం దెబ్బతింటుందని,పొగ వల్ల ప్రజలు ఇబ్బంది పడతారని తెలిపారు.అదేవిధంగా ఎండాకాలంలో గ్రామంలో నీటి కొరత ఏర్పడే ప్రమాదం ఉందని,కాబట్టి గ్రామపంచాయతీ అనుమతి లేకుండా చెరువుల నుంచి నీళ్లు తోడరాదని ఆయన స్పష్టం చేశారు.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

## సమతుల్య ఎరువుల వాడకంతోనే అధిక దిగుబడులు



**ప్రజాపక్షం/మోటకొండూరు :** సమతుల్య ఎరువుల వాడకంతోనే అధిక దిగుబడులు సాధించవచ్చని, రసాయనిక ఎరువులు వాడితే భూమిలో సారం తగ్గి పంట దిగుబడులు తగ్గుతాయని హార్టికల్చర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎ.క్రిష్ణా రెడ్డి, సోయిల్ సైన్స్ శాస్త్రవేత్త డాక్టర్ పుష్పాంజలిలు అన్నారు. మంగళ వారం చాడలో వారు భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థ, సంతోష్ నగర్, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో మేరా గావ్ మేరా గౌరవ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 'మట్టి ఆరోగ్య యాజమాన్యం మరియు సమతుల్య ఎరువుల వాడకం అనే అంశంపై రైతులకు ప్రత్యేక సదస్సు ఏర్పాటు చేశారు. రైతులు మట్టి పరీక్షలు చేయించుకుని, భూమిలో ఉన్న పోషకాల లోపాలను బట్టి సమతుల్య పద్ధతిలో ఎరువులు వేసుకున్నప్పుడే తక్కువ ఖర్చుతో నాణ్యమైన, అధిక దిగుబడులు సాధించవచ్చని వివరించారు. తోటల పెంపకంలో మరియు మెట్ట పంటల సాగులో రైతులు శాస్త్రీయ పద్ధతులు పాటించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వెంకటేష్, స్థానిక సర్పంచ్ ఆకుల శ్రీనివాస్, ఉప సర్పంచ్ పెలిమెళ్ళి భూమయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అంతరించిపోతున్న గౌండ్ల కులవృత్తికి జీవం పోస్తున్న గౌడన్న



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** గ్రామీణ సంస్కృతికి ప్రతీకగా నిలిచిన గౌండ్ల కులవృత్తి నేటి ఆధునిక కాలంలో కనుమరుగవుతున్న వేళ, తమ సాంప్రదాయ వృత్తిని కొనసాగిస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామానికి చెందిన కొండం బాల్ రాజ్ గౌడ్. తాటి చెట్లపైకి ఎక్కి కల్లు గీయడం, ప్రకృతి సహజ పద్ధతుల్లో జీవనం సాగించడం ద్వారా పాత వృత్తికి మళ్లీ ప్రాణం పోస్తున్నాడు. తొలుత పండుతాటి కళ్ళు తీసి సంప్రదాయ బద్ధంగా వస్తున్న ఆచారంలో భాగంగా ఆది జాంబవ కుల వంశస్థులు అయిన తమ మిత్రుడు కోట భాస్కర్ కు తాటికల్లును పోసి కులవృత్తిని గౌరవిస్తున్నాడు. ప్రస్తుతం చాలా మంది ఇతర ఉపాధుల వైపు మొగ్గు చూపుతున్న సమయంలో కష్టాన్ని నమ్ముకుని పూర్వీ కుల వృత్తిని గౌరవంగా కొనసాగించడం విశేషం. గ్రామ ప్రజలు కూడా ఆయన కృషిని అభినందిస్తూ, గౌండ్ల సంప్రదాయాన్ని కాపాడుతున్నారని ప్రశంసిస్తున్నారు. కులవృత్తి చిన్నది కాదు & మన సంప్రదాయం మన గౌరవం అని అంతరించిపోతున్న సంప్రదాయ వృత్తులను ప్రభుత్వం ప్రోత్సహించాలని ఈ సందర్భంగా కోరారు.

## సాయిబాబాపై ఆరోపణలకు స్పష్టతనిస్తూ, ప్రామాణిక ఆధారాలతో శత ప్రశ్న శరసంధానం గ్రంథం



**ప్రజాపక్షం/భువనగిరి :** షిర్డీ సాయిబాబాపై ఇటీవల కాలంలో పలువురు వ్యక్తులు చేస్తున్న వివిధ ఆరోపణలకు స్పష్టతనిస్తూ, ప్రామాణిక ఆధారాలతో సిద్ధగురు శ్రీ రమణానంద మహర్షి రచించిన శత ప్రశ్న శరసంధానం గ్రంథాన్ని ఘనంగా ఆవిష్కరించారు. భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లిలోని రమణేశ్వరంలో జరిగిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా రమణానంద మహర్షి మాట్లాడుతూ షిర్డీ సాయి బాబా జీవితం, బోధనలు, ఆధ్యాత్మిక పరంపరపై వస్తున్న సందేహాలు, విమర్శలు, ఆరోపణలకు సమాధానంగా ఈ గ్రంథాన్ని సిద్ధం చేసినట్లు తెలిపారు. శత ప్రశ్న శరసంధానం పేరుతో రూపొందించిన ఈ పుస్తకాన్ని సిద్ధగురు శ్రీ రమణానంద మహర్షి మొత్తం 11 భాషల్లో రచించడం విశేషం. భక్తుల్లో నెలకొన్న అనేక సందేహాలకు చారిత్రక, ఆధ్యాత్మిక, ప్రామాణిక ఆధారాలతో సమగ్ర వివరణ ఇవ్వడమే ఈ గ్రంథం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి తెలంగాణతో పాటు వివిధ ప్రాంతాల నుంచి ప్రముఖ షిర్డీ సాయి దేవాలయాల నిర్వాహకులు, ట్రస్టు సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు సాయి మందిరాల ప్రతినిధులు మాట్లాడుతూ, సాయిబాబాపై అసత్య ప్రచారాలు జరుగుతున్న నేపథ్యంలో వాస్తవాలను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. సిద్ధగురు శ్రీ రమణానంద మహర్షి ప్రసంగిస్తూ, ఏ ఆధ్యాత్మిక మహానుభావుడి గురించి అయినా అవగాహన లేకుండా విమర్శలు చేయడం సమాజంలో అయోమయానికి దారితీస్తుందని అన్నారు. సాయి బాబా జీవితం మానవత్వం, సేవాభావం, సమానత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. భక్తుల సందేహాలకు సమగ్ర సమాధానంగా ఈ గ్రంథాన్ని సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచికంటి ధనుంజ య్య, బీవీ సాయి, గుండా మల్లయ్య, ప్రసాద్, అనిల్కుమార శ్యామ్, సంజయ్కుమార్, సాయి వాహిణి, విజయలక్ష్మి , అనురాధ పాల్గొన్నారు. సాయిబాబా భక్తులు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తి తీర్చేందుకు కొత్త మోటర్ ఏర్పాటు



**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండల పరిధిలోని ఇంద్రపాలనగరం గ్రామంలో అవుసలోని కుంటలోగల గ్రామపంచాయతి బోర్ మోటార్ పూర్తిగా చెడిపోవడంతో గ్రామ ప్రజలకు నీటి సమస్యలు తలెత్తకుండా గ్రామసర్పంచ్ గర్దాస్ విక్రమ్ తక్షణమే నూతన మోటార్‌ని ఏర్పాటు చేశారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్నందుకు ప్రజలు సంతోషాన్ని వ్యక్తంచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.



## సబ్సిడీ జీలుగు విత్తనాలను సద్వినియోగం

**ప్రజాపక్షం/(మఠంపల్లి)హుజూర్‌నగర్:** ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా సబ్సిడీపై అందజేస్తున్న జీలుగు విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి.శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యయసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు సబ్సీడీపై అందజేస్తున్న జీలుగు విత్తనాలను చైర్మన్ జవాజీ రామచంద్రయ్య ప్రారంభించారు. జీలుగు విత్తనాలు కావాల్సిన రైతులు పట్టాదారు పాస్‌బుక్ జీరాక్స్, ఆధార్‌కార్డు జీరాక్స్‌లతో వ్యవసాయ క్లస్టర్ విస్తరణ అధికారులను సంప్రదించాలని కోరారు. జీలుగు బ్యాగ్ 30 కేజీలు పూర్తి ధర 4905 రూపాయలకు ఉండగా 50శాతం రాయితీ 2452పోను 2452 చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎల్ మంగ, ఎంపిడివో జగదీష్‌కుమార్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ బాణోతు నాగేశ్వరరావవు, సంఘు కార్యదర్శి బత్తుల తిరపయ్య, ఎఈవోలు శ్రావ్యంజలి, త్రివేణి, సంఘు సిబ్బంది సామేలు, సతీష్‌కుమార్, నాగరాజు, నాగేశ్వరరావు, సుభాని, పున్నయ్య పాల్గొన్నారు.

## న్యాయవాది మరణం బాధాకరం



**ప్రజాపక్షం/రామన్నపేట :** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో మంగళవారం రామన్నపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ మాసాబ్ ట్యాంక్ చెందిన లోకల్ అడ్వైజర్ న్యాయవాది ఎండి ఖాజామొయినుద్దీన్ కొంతమంది దుండగుల చేతిలో హత్యకు గురికావడం రామన్నపేట బార్ అసోసియేషన్ ముక్తకంఠంతో ఖండించారు. ఖాజా మొయినుద్దీన్ వక్ఫ్ భూముల ఆక్రమణ దారుల మీద సివిల్ కేసులు వేసి వక్ఫా భూముల పరిరక్షణకు కృషి చేయుటలో పాటుపడుతున్న క్రమంలో వారిని అత్యంత దారుణంగా కిరాయి హంతకులతో హత్య చేయించుట చాలా బాధాకర విషయమన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి మజీద్, ఉపాధ్యక్షులు సంగిశెట్టి బాలరాజు, ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి, ఐలు జిల్లా ఉపాధ్యక్షులు పాల్వంచ జగతయ్య, బార్ అసోసియేషన్ సెక్రటరీ యాదాసు యాదయ్య, సీనియర్ న్యాయవాదులు బి డేవిడ్, నకిరేకంటి మొగులయ్య, గాలి లింగయ్య, నోముల స్వామి, ఏజిపి సుక్క శ్రవణ్, వై సురేష్, నూతి రమేష్, మహేష్ పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీకి రాని పంచాయతీ కార్యదర్శి




**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లా చందంపేట మండలం పోలేపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి సైదులు గ్రామ ప్రజలకు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎన్ఎస్‌యూఐ జాతీయ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ పానుగంటి శ్రీకాంత్ అన్నారు. గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యలు, అతిశుద్ధి కేందరం నిర్వహణ సమస్యలు, వివిధ ధృవపత్రాల అవసరాల కోసం గ్రామ ప్రజలు కార్యదర్శని సంప్రదించేందుకు ప్రయత్నిస్తున్నప్పటికి ఫోన్‌కు స్పందించకపోవడం సరైన విధానం కాదన్నారు. ప్రజలకు సేవ చేయాల్సిన బాధ్యత కలిగిన అధికారులు విధులకు నిర్లక్ష్యం వహించడం వల్ల గ్రామ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈ విషయంపై అనేక సార్లు హెచ్చరించినప్పటికి కార్యదర్శి వైఖరిలో మార్పు రాకపోవడం బాధాకరం అని సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే చొరవ తీసుకొని గ్రామ పంచాయతీ కార్యదర్శి విధులకు క్రమం తప్పకుండా హాజరై ప్రజల సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో గ్రామ ప్రజలతో కలిసి మండల పరిషత్ కార్యాలయం ముందు ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.



## ప్రశాంత వాతావరణంలో బక్రీద్ జరుపుకోవాలి

**ప్రజాపక్షం/దేవరకొండ;** బక్రీద్ (ఈద్ ఉల్ అధా) పండుగను ప్రజలు శాంతి, సామరస్యాలు, పరస్పర సహకారంతో జరుపుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అందరూ కలిసికట్టుగా వేడుకలు నిర్వహించుకోవాలని దేవరకొండ స్టేషన్ హౌస్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి కోరారు. మంగళవారం స్థానిక మక్కా మస్జీద్‌లో జరిగిన ముస్లిం మత పెద్దలు, మస్జీద్ కమిటిల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం ఈద్గాను సందర్శించి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా వాహనాలు నిలుపుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మదర్స మిస్బా ఉల్ ఉలుమ్ అధ్యక్షులు యండి సాధిక్ హుస్సేన్ అలి, ఈద్గా కమిటి సెక్రటరీ ఇలియాస్‌పటేల్, దేవరకొండ మార్కెట్ కమిటి డైరెక్టర్ దస్తగిర్, 11వ వార్డు కౌన్సిలర్ నవీద్, ఖాజా మైనోద్దీన్, షబ్బీర్, షకీల్, కో ఆప్షన్ సభ్యులు ముజీబ్, ఆఫ్రోజ్, ఖాజా, సుభాన్‌ఖాన్, హసీబ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నిరసన

**ప్రజాపక్షం/నందికొండ:** మున్సిపాలిటీ పరిధిలోని ఎన్ఎస్‌పి క్వార్టర్స్ నివాసితులకు ఇళ్లు ఖాళీ చేయాలంటూ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో డ్యాం పర్యవేక్షక ఇంజనీర్ కార్యాలయం మంగళవారం వద్ద నిరసన చేపట్టారు.అనంతరం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సీతారాం నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడు రమేష్ జి మాట్లాడుతూ ఏళ్ల తరబడి నివసిస్తున్న ప్రజలకు ఇళ్ళ ఖాళీ నోటీసులు ఇవ్వడం అన్యాయమని విమర్శించారు.ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ రెడ్డి 58,59 జీవోల ప్రకారం ఇళ్ల రిజిస్ట్రేషన్ హామీ ఇచ్చి,అనంతరం అమలు చేయకపోవడం బాధాకరమన్నారు.ఇప్పటికే లక్షల రూపాయలు వెచ్చించి రిజిస్ట్రేషన్ అయిన ఇళ్లకూ చెల్లింపుల నోటీసులు ఇవ్వడం హాస్యాస్పదమని పేర్కొన్నారు.

## ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం హర్షణీయం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం హర్షణీయమని, అయితే ఉద్యోగ భద్రతతో కూడిన విలీన ప్రక్రియ జరగాలని తెలంగాణ మజ్దూర్ యూనియన్ రీజియన్ కార్యదర్శి గోపనబోయిన శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని అశోక్‌నగర్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సంస్థలో దీర్ఘకాలికంగా పేరుకపోయిన సమస్యలు ఉన్నాయని, వాటికి పరిష్కార మార్గాలు చూపుతూ విలీనం చేయాలన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజైన జూన్ 2న విలీన ప్రకటన విడుదల చేయాలన్నారు. అనంతరం డిపో కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా శ్యామ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చామకూరి వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా కొనకంచి అంజిని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సత్యనారాయణ, హైమా, మమత, మెర్సీ, రజిత, రాధా, బేగం, యాదగిరి, శ్రీను, శ్రవణ్‌కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 3న నకిరేకల్‌లో టియుడబ్ల్యుజె మహాసభ

**జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి**

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** టీయూడబ్ల్యూజే(ఐజేయూ)నల్లగొండ జిల్లా మహాసభను జూన్3న నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి తెలిపారు.మంగళవారం నల్లగొండలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈమహాసభకు నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశం,ప్రెస్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి,టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామనారాయణ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.ప్రభాకర్ రెడ్డి హాజరవుతారని వెల్లడించారు. జిల్లా నలుమూలల నుంచి జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.జిల్లాలో నిర్వహిస్తున్న సభ్యత్వ నమోదు క్యాంపెయిన్‌కు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా,చిన్న పత్రికలు,ఫొటో జర్నలిస్టులు,వీడియో జర్నలిస్టుల నుంచి అనూహ్యమైన స్పందన లభిస్తోందన్నారు. ఎండలు తీవ్రంగా ఉన్నప్పటికీ సంఘం బాధ్యులు సభ్యత్వ నమోదులో చురుకుగా పాల్గొన్నందుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ నెల 27తో సభ్యత్వ నమోదు ముగుస్తుందని,ఇంకా సభ్యత్వం పొందని వారు స్థానిక మండల,నియోజకవర్గ,జిల్లా బాధ్యులను సంప్రదించి సభ్యత్వం తీసుకోవాలని కోరారు.జిల్లాలోని ప్రతి జర్నలిస్టు హక్కుల కోసం టీయూడబ్ల్యూజే కృషి చేస్తుందని,జర్నలిస్టులకు ఇంటి స్థలం,ఇంటి నిర్మాణం,హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్ కార్డులు అందించేందుకు యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని కృష్ణారెడ్డి పేర్కొన్నారు.

## విద్యా ప్రమాణాలు అభివృద్ధికి దోహదం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** విశ్వవిద్యాలయంలో తీసుకుంటున్న నిర్ణయాలు విద్యా ప్రమాణాలు,పరిశోధన,నాణ్యత,విద్యార్థి సంక్షేమాన్ని మరింతగా అభివృద్ధి చేయడానికి దోహదపడతాయని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్ అన్నారు. మంగళవారం విశ్వవిద్యాలయ సమావేశ మందిరంలో ఉపకులపతి అధ్యక్షతన అకాడమిక్ సినేట్ సమావేశం జరిగింది.ఈసందర్భంగా విసి మాట్లాడుతూ కొత్తగా నియమితులైన డీన్, రిజిస్ట్రార్ నియామకాలు, పదోన్నతులు అనుబంధ విద్యా విభాగాల బలోపేతానికి ఉపయోగపడతాయని తెలిపారు.విశ్వవిద్యాలయంలో నూతన పీజీ, రీసెర్చ్ ప్రోగ్రాములను ప్రారంభించేందుకు విద్యా ప్రతిపాదనలకు ఆమోదం.

2. విద్యార్థుల అకడమిక్ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సిలబస్ పునర్విమర్శ,కొత్త కోర్సుల ఆమోదం,ఇవాల్యుయేషన్ విధానాల్లో అవసరమైన సవరణలు.202425 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక లెక్కల సమర్పణకు ఆమోదం. తెలిపారు.202526 సంవత్సరానికి డ్రాఫ్ట్ బడ్జెట్, రివైజ్డ్ బడ్జెట్‌ను సెనేట్ ముందు సమర్పించి ఆమోదం పొందారు.సెనేట్ సభ్యుల నిర్మాణాత్మక సూచనలను వీసీ అభినందించారు. ఈ నిర్ణయాలు విశ్వవిద్యాలయ విద్యా ప్రమాణాలు,పరిశోధన నాణ్యత,విద్యార్థి సంక్షేమాన్ని మరింతగా పెంపొందిస్తాయని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పూర్వ ఉపకులపతి గంగాధర్,కట్టా నరసింహారెడ్డి,భాగ్య నారాయణ, నరేందర్ రెడ్డి,రిజిస్ట్రార్ కొప్పుల అంజిరెడ్డి,ఆచార్య శ్రీదేవి,ఆచార్య రేఖ,ఆకుల రవి,అల్వాల రవి,అన్నపూర్ణ,డాక్టర్ జీ.ఉపేందర్ రెడ్డి,హరీష్ కుమార్ తదితర అధికారులు,వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు,సెనేట్ సభ్యులు పాల్గొన్నారు.

## లోన్ల పేరిట వేలిముద్రలు సేకరించి పంచాయతీపై తప్పుడు ఫిర్యాదు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఆర్థిక సహాయం అందేమాడా లోన్ల అప్లికేషన్లంటూ మోసం చేసి ఒక మహిళా వార్డు సభ్యురాలి వేలిముద్రలను సేకరించి వాటిని గ్రామపంచాయతీపై తప్పుడు ఆరోపణల కోసం ఉపయోగించిన ఇద్దరు వార్డు సభ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వీర్లపాలెం గ్రామపంచాయతీ 3వ వార్డు మెంబర్ ధీరావత్ సాలి మంగళవారం నల్లగొండ జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేసి మాట్లాడారు. దామరచర్ల మండలం వీర్లపాలెంకు చెందిన 1వ వార్డు సభ్యుడు గుంజ రామయ్య, 2వ వార్డు సభ్యుడు అల్లం నాగరాజులు గ్రామపంచాయతీలో తీర్మాణాలు లేకుండా నిధులు డ్రా చేస్తున్నారంటూ ఈనెల 25న ప్రజావాణిలో కలెక్టర్‌కు అబద్ధపు ఫిర్యాదు సమర్పించారన్నారు. తనకు ఎలాంటి సంబంధం లేకపోయినా తన పేరును, గత లోన్ల సాకుతో సేకరించిన వేలిముద్రలను దానికి జత చేసి పెద్ద మోసానికి పాల్పడ్డారని ఆరోపించారు. తాము ఎల్లప్పుడు గ్రామ సభల్లో హాజరవుతూ పంచాయతీ తీర్మాణాలకు అనుగుణంగానే మద్దతు తెలుపుతున్నామని స్పష్టం చేశారు. అబద్ధపు మాటలతో తోటి మహిళా సభ్యురాలి ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తూ అధికారులను బురిడి కొట్టించిన గుంజ రామయ్య, అల్లం నాగరాజుపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో భాస్కర్ తదితరులు ఉన్నారు.

## బాల్య వివాహాలతో బతుకు ఆగం చేసుకోవద్దు



**ప్రజాపక్షం/డిండి;** బాల్య వివాహాలతో ఆడబిడ్డల బతుకులను తల్లిదండ్రులు ఆగం చేయొద్దని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అనిత అన్నారు. మంగళవారం ఎర్రారం గ్రామ పంచాయతీ పాలకవర్గంలో సమావేశం సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలతో ప్రసవ సమయంలో తల్లిబిడ్డల ప్రాణాలకు ప్రమాదం ఉందని బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను తెలిపారు. బాల్య వివాహాలు లేని గ్రామ పంచాయతీగా ఉండాలని తీర్మానించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బొడ్డుపల్లి వరసాల లక్ష్మయ్య, అంగన్‌వాడీ టీచర్లు అరుణ, జయలక్ష్మి, షమీమ్, హెల్త్ సిబ్బంది కౌసల్య, పంచాయతీ కార్యదర్శి హరి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని గోనబోయినపల్లి గ్రామంలో మహిళా వారోత్సవాలు నిర్వహించారు. సమతుల ఆహారం ఆరోగ్యకరమైన జీవన శైలిపై ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. రోజు తీసుకునే ఆహారంలో పండ్లు, కూరగాయలు, పప్పులు, ఉండేలా చూసుకోవాలని జంక్ ఫుడ్స్, అధిక చక్కెర, ఉప్పు, నూనె, ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలు తగ్గించాలని సూచించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కళావతి, అరుణ, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎండల మంటకు తోడు విద్యుత్ కోతలు

**ప్రజాపక్షం/నందికొండ:** నాగార్జునసాగర్‌లోని నందికొండ మున్సిపాలిటీ ప్రజలు ఒకవైపు భానుడి భగభగలతో,మరోవైపు తరచూ జరుగుతున్న విద్యుత్ కోతలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.రాత్రి,పగలు తేడా లేకుండా ఎప్పుడు పడితే అప్పుడు గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజల దైనందిన జీవనం అస్తవ్యస్తమవుతోంది.వేసవి తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న సమయంలో కరెంట్ లేక ఫ్యాన్లు, కూలర్లు పనిచేయక చిన్నారులు, వృద్ధులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.విద్యుత్ కోతల ప్రభావం తాగునీటి సరఫరాపై తీవ్రంగా పడుతోంది. కరెంట్ లేకపోవడంతో నీటి పంపింగ్ వ్యవస్థలు సక్రమంగా పనిచేయక పలు ప్రాంతాల్లో సమయానికి నీళ్లు రావడం లేదు. దీంతో ఇప్పటికే వేసవి నీటి కొరతతో ఇబ్బంది పడుతున్న ప్రజలు మరింత అవస్థలు పడుతున్నారు.అధికారుల ముందస్తు ప్రణాళిక లోపమా లేక సాంకేతిక సమస్యలా అనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.

## ఫిట్‌నెస్‌తోనే విధుల్లో చురుకుదనం



**ప్రజాపక్షం/నందికొండ:** విధి నిర్వహణలో సమర్థత, అప్రమత్తత, చురుకుదనం కోసం శారీరక దారుఢ్యం అత్యంత అవసరమని ఎస్‌పీఎఫ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాసరావు,ప్రతాప్ నాయుడు పేర్కొన్నారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక cయాక్షన్99e కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాగార్జునసాగర్‌లో ఎస్‌పీఎఫ్ ఆధ్వర్యంలో 10 కిలోమీటర్ల రన్ నిర్వహించారు. ఎస్‌పీఎఫ్ డైరెక్టర్ జనరల్ స్వాతి లక్రా,జోన్ డీఐజీ మాధవరావు ఆదేశాల మేరకు పైలాన్ పిల్లర్ నుంచి హిల్ కాలనీ డౌన్ పార్క్ వరకు ఈ రన్ కొనసాగింది.ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ విధి నిర్వహణలో సిబ్బంది మరింత చురుగ్గా, సమర్థంగా వ్యవహరించాలంటే ఫిట్‌నెస్‌పై నిరంతర దృష్టి అవసరమని స్పష్టం చేశారు.అనంతరం సిబ్బందితో పలు రకాల శారీరక వ్యాయామాలు నిర్వహించారు.కార్యక్రమంలో జెన్‌కో, నాగార్జునసాగర్ డ్యాం ఎస్‌పీఎఫ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్జాతీయ పైలెట్ దినోత్సవ వేడుకలు ఘనంగా 108 సిబ్బంది



**ప్రజాపక్షం/భువనగిరి :** ఆపదలో ఉన్నవారిని ఆసుపత్రికి చేర్చి, ప్రాణాలు కాపాడటంలో రాత్రింబవళ్లు శ్రమిస్తున్న అంబులెన్స్ పైలట్ల (డ్రైవర్ల) సేవలు అమూల్యమైనవి. అంబులెన్స్ పైలెట్స్ దినోత్సవ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు. సమాజంలో ఎన్నో వృత్తులు ఉన్నప్పటికీ, కాలంతో పోటీ పడుతూ, ట్రాఫిక్కు సైతం లెక్కచేయకుండా ఒకరి ప్రాణాన్ని కాపాడాలనే తపనతో పనిచేసే అంబులెన్స్ డ్రైవర్ల వృత్తి అత్యంత పవిత్రమైనదని అన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోనూ తమ ప్రాణాలను పణంగా పెట్టి వేలాది మందిని కాపాడిన అంబులెన్స్ సారథుల రుణం తీర్చలేనిది భువనగిరి 108 కార్యాలయంలో అంతర్జాతీయ పైలెట్ దినోత్సవ వేడుకల సందర్భంగా యాదాద్రి జిల్లా ఇన్చార్జి 108 మహేష్ కుమార్ ఆధ్వర్యంలో పైలెట్ దినోత్సవ వేడుకలను కేక్ కట్ చేసి జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పైలెట్ ఎలేందర్, పైలట్ వెంకటేష్ విజయ్, సోమేష్ విశ్వం మహేష్ నరేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## డ్రోన్ కెమెరాలతో నిఘా

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** పట్టణంలో గంజాయి, హుక్కా, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం నియంత్రించేందుకు డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసినట్లు సూర్యాపేట పట్టణ సిఐ వెంకటయ్య తెలిపారు. మంగళవారం సాయంత్రం సద్దుల చెరువు వద్ద డ్రోన్ కెమెరాల ద్వారా ఖాళీ ప్రదేశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నేరమన్నారు. గంజాయి, హుక్కా లాంటి నిషేధిత పదార్థాలు సేవిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఏడుకొండలు, సిబ్బంది పాల్గొన్నారు.



## మహమ్మద్ జాఫర్‌ను పరామర్శించిన చిరుమర్తి

**ప్రజాపక్షం/నకిరేకల్ :** మున్సిపాలిటీ మైనార్టీ నాయకుడు మహమ్మద్ జాఫర్ అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటు న్నాడు. మంగళవారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జాఫర్ ను పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్,పిఎసిఎస్ మాజీ చైర్మన్ పల్ రెడ్డి మహేందర్ రెడ్డి,నాయకులు పెండెం సదానందం,సామ మహేందర్ రెడ్డి,పల్లె విజయ్,మాద నగేష్,రాచకొండ వెంకన్న,గుర్రం గణేష్ తదితరులు ఉన్నారు.

## బెల్లి లలితక్క వర్ధంతి



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** తుర్కపల్లి మండలంలోని గంధమల్ల గ్రామంలో మంగళవారం తెలంగాణ గాన కోకిల బెల్లి లలితక్క వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బొత్త రాములు బెల్లి లలిత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో తెలంగాణాలో ప్రజలు ఏదోర్కొన్న కష్టాలపై ఎన్నో పాటలు పాడి, ప్రజలను చైతన్య పరిచిన అమరవీరురాలు బెల్లి లలిత ఆశయ సాధనలో నడవాలని ఆయన తెలిపారు. గంధమల్ల గ్రామ ఉప సర్పంచ్ బాలరాజు, నర్సిములు, ఎల్లేష్, కలకుంట్ల సత్యనారాయణ గౌడ్, చందు పాల్గొన్నారు.

## రాజగోపాల్ రెడ్డిని కలిసిన దైద రవీందర్



**ప్రజాపక్షం/నకిరేకల్ :** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని మంగళవారం మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ మర్యాద పూర్వకంగా కలిశారు.ఈభేటీలో పలు అంశాలపై చర్చించినట్లు సమాచారం.ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి ఉన్నారు.

## బిఎల్ఎలకు సమావేశం

**ప్రజాపక్షం/నకిరేకల్ :** రాష్ట్రంలో చేపట్టబోయే ఎస్ఐఆర్ ప్రక్రియపై బిజెపి పార్టీ మండల స్థాయి సమావేశం ఆ పార్టీ మండల అధ్యక్షుడు బుడిగ సైదులు అధ్యక్షతన నకిరేకల్ లో జరిగింది.ఈ సందర్భంగా ఆపార్టీ మండల ఇన్చార్జి నూకల వెంకటనారాయణ రెడ్డి మాట్లాడారు ఓటర్ జాబితాలో చేర్పులు,మార్పులపై అవగాహన కల్పించారు.ఈసమావేశంలో మాజీ మండల అధ్యక్షుడు యానాల శ్రీనివాస్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు,నెలిమల లక్ష్మయ్య,కొల్లు శివశంకర్,రాచకొండ పెద్దలు పాల్గొన్నారు.

# మంత్రి సహకారంతో అభివృద్ధి పనులు వేగవంతం



### అన్ని డివిజన్లు అభివృద్ధికి కృషి చేస్తాం:మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** నగరంలోని ప్రతి డివిజన్‌లో నెలకొన్న విద్యుత్, మంచినీటి,అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలు వెంటనే పరిష్కరించి మంత్రి సహకారంతో అభివృద్ధి పనులు వేగవంతం చేస్తున్నామని మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరంలో మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన సాధారణ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో పలు డివిజన్ల కార్పొరేటర్లు నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ లోని అన్ని డివిజన్లో విద్యుత్, మంచినీటి,అండర్ గ్రౌండ్ సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అదేవిధంగా పలు డివిజన్లలో పెండింగ్ పనులపై అధికారులను నిలదీస్తూ ఈసమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు మేయర్ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో నగర మున్సిపల్ కార్పొరేషన్ లో ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవడం తో పాటు అన్ని డివిజన్ల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అదేవిధంగా వేసవిలో ఎక్కడ కూడా ప్రజలకు మంచినీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. అధికారులు ప్రజలను ఇబ్బందులు కలిగిస్తే సహించమని నగరంలో తాగునీరు,వీధి దీపాలు, డ్రైనేజీ సమస్యలపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు.పట్టణంలో కరెంటు కోతలను నివారిస్తూ అన్ని డివిజన్లలో తాగునీటి సమస్య పరిష్కరించి ప్రతి ఇంటికీ నల్లా ద్వారా స్వచ్ఛమైన మంచినీరు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ అమే ర్, కార్పొరేటర్లు,మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలతో జీవితాలు ఆగం



**ప్రజాపక్షం/నకిరేకల్ :** బాల్య వివాహాలు చేయడం వల్ల జీవితాలు ఆగమవుతాయని సర్పంచ్ పోట్టబత్తుల జయమ్మ వెంకటేశం,ఐసిడిఎస్ సూపర్వైజర్ భవాని పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని నోముల గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కిషోర బాలికలు,తల్లులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని గ్రామంలో ఇకమీదట బాల్యవివాలు చేయవద్దని కోరారు. చిన్నారులకు జంక్ ఫుడ్ ఇవ్వడం వల్ల వారు అనారోగ్య బారిన పడతారన్నారు.పౌష్టికాహారం పై అవగాహన కల్పించి ఎలా తయారు చేసుకోవాలో వివరించారు.ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ కోమటిరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రమేష్, అంగన్వాడి టీచర్లు జాజుల లక్ష్మి,కైరునిసా బేగం,ఇంతియాజ్,కవిత, వార్డు సభ్యులు, ఆశా వర్కర్లు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## బునాదిగాని కాలువను పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం



**ప్రజాపక్షం/బీబీనగర్ :** మండలంలోని మక్త అనంతారం గ్రామంలో ప్రారంభమైన బునాది కాలువను మంగళవారం బోనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఇరిగేషన్ అధికారులతో కలిసి కాలువను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దెబ్బతిన్న కల్వర్టులను మరమ్మతులు చేసి రైతులకు వచ్చే పంటకు సాగునీరు అందించాలని ఇరిగేషన్ అధికారులను ఆయన ఆదేశించారు. ఎర్రగుంట వద్ద కాలువనుపరిశీలించిన అనంతరం సాగునీటి వృధాగా పోకుండా మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఆయన వెంట ఇరిగేషన్ ఇఈ శైలేందర్, డిఈ లావణ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగళి రెడ్డి, జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు కొలను సత్తిరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు ధర్నా బోయిన కిలేందర్, పంజాల శ్రీనివాస్ గౌడ్, నాయకులు గండు బసవయ్య యాదవ్, వాకిటి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ



**ప్రజాపక్షం/నకిరేకల్ :** మండలంలోని నోముల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఉపాధి కూలీలకు మజ్జిగ,అరటిపండ్లు పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఆపార్టీ రాష్ట్ర నాయకులు ప్రసన్న రాజ్ మాట్లాడారు.ఉపాధి హామీ పథకం నిరుపేదలకు వరం లాంటిద న్నారు. ఈ పథకంతో పేదలకు లాభం చేకూరుతుందని,ఆ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నీరుగార్చే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు.కూలీలు వడదెబ్బ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు యాతాకుల సోమయ్య,చౌగోని శంకర్, బాధిని యాదయ్య,యల్మకంటి జానయ్య,ఆలగడప సైదులు,ఎలిజాల సైదులు,యల్మకంటి చిన్న జానయ్య తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు, బాలికలు అన్ని రంగాల్లో ముందడగు వేయాలి

**ప్రజాపక్షం/తిరుమలగిరి (తుంగతుర్తి) :** మహిళలు, బాలికలు అన్ని రంగాల్లో ముందడగు వేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళా సాధికారత కోసం మంగళవారం తిరుమలగిరి మండల సమైక్య ఆధ్వర్యంలో మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా తిరుమలగిరి మహిళ సమైక్య ఆధ్వర్యంలో స్నేహ సంఘాల బాలికలకు సైకిళ్లను పంపిణీ చేసి మాట్లాడారు. గ్రామీణ ప్రాంత బాలికల్లో దాగి ఉన్న క్రీడానైపుణ్యాలను వెలికితీయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. బాలికలకు క్రీడల పట్ల అవగాహన కల్పించడంతో పాటు, సైక్లింగ్ నేర్చుకోవాలనే ఆసక్తి, మక్కువ ఉన్న విద్యార్థినులను ప్రోత్సహించేందుకు ఈ సైకిళ్లను అందజేసినట్లు తెలిపారు. సైక్లింగ్ అనేది శారీరక దృడత్వానికి మాత్రమే కాకుండా, బాలికల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి తహశీల్దార్ హరిప్రసాద్, ఎంపిడిఓ లాజర్, ఏపిఎం లక్ష్మి , సిసి నాగయ్య, ఎమ్మెస్ అధ్యక్షురాలు కవిత పాల్గొన్నారు.

## పిల్లలమర్రి పినవీర భద్ర కళా పీఠం గ్రంథాలయానికి పుస్తకాల వితరణ



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** పట్టణానికి చెందిన ప్రముఖ కవి,చరిత్రకారులు,సిలివేరు కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షులు సిలివేరు లింగమూర్తి తన వ్యక్తిగత గ్రంథాలయం నుంచి సాహిత్య,చారిత్రక ప్రాధాన్యత కలిగిన సుమారు 1000 విలువైన గ్రంథాలను సూర్యాపేటలోని పిల్లలమర్రి పినవీరభద్ర కళాపీఠం గ్రంథాలయానికి అందజేశారు.ఈ సందర్భంగా లింగమూర్తి మాట్లాడుతూ తాను జీవితకాలంలో సంపాదించుకున్న ఈ విలువైన పుస్తకాలు భవిష్యత్తు తరాలకు అందాలంటే పిల్లలమర్రి పినవీరభద్ర కళాపీఠం గ్రంథాలయం ద్వారానే సాధ్యమని భావించానన్నారు. పరిశోధకులకు,పోటీ పరీక్షార్థులకు ఎంతో ఉపయోగపడే అరుదైన గ్రంథాలను అందించిన సిలివేరు లింగమూర్తికి గ్రంథాలయ నిర్వాహకులు శీల అవిలేను కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో సృజన సాహితీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సాగర్ల సత్తయ్య పాల్గొన్నారు.

## జెన్ను స్ఫూర్తితో పోరాడుదాం

**ప్రజాపక్షం/నకిరేకల్ :** దేశంలో అర్థవలస, అర్థ భూస్వామ్య, ఫ్యూడల్ వ్యవస్థను దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథా ద్వారానే కూల్చగలమని విశ్వసించిన జన్ను మార్గం అనుసరణీయమని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఎం.డేవిడ్ కుమార్ పేర్కొన్నారు.మంగళవారం స్థానిక యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో జెన్ను ఐదవ వర్ధంతి సందర్భంగా నక్సలిజం ప్రాధాన్యత అనే అంశంపై జిల్లా కార్యదర్శి సాగర్ అధ్యక్షతన ఉపన్యాసభ జరిగింది.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జెన్ను రహస్య బహిరంగ జీవితాన్ని కొనసాగిస్తూ విప్లవోద్యమం కోసం క్రమశిక్షణతో ఉద్యమాలను నడిపాడని ప్రాణత్యాగం చేశాడని కొనియాడారు.దేశంలోని నిర్దిష్ట పరిస్థితులను అంచనా వేసుకొని ప్రజా పోరాటాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు జ్వాల వెంకటేశ్వర్లు,అంబటి చిరంజీవి, పజ్జూరు ఉపేంద్ర, గజ్జి రవి,వేముల శంకర్,వెంకటేశ్వర్లు,బివి చారి,బొంగరాల నర్సింహా పాల్గొన్నారు.

